విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 29, డిసెంబర్ 2025

## కల్వర్టు పనులు పర్యవేక్షణ..

**విశాలాంధ్ర-యాడికి :** గత సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి ప్రచారానికి వెళ్లినప్పుడు చెన్నకేశవ స్వామి కాలనీ ప్రజలు.. కల్వర్టు లేక తాము మురికి కాలువలో రాకపోకలు సాగిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే అధికా రులతో చర్చించి నిధులు మంజూరు చేయించడంతో కాంట్రాక్టర్లు పనులను వేగంగా చేపడుతున్నారు. ఆదివారం టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెలిగండ్ల ఆదినారాయణ, టి.డి.పి. బీ.సీ.సెల్ మండల అధ్యక్షుడు తిరం పురం నీలకం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కరెంట్ రహమతుల్లా, వెనిగండ్ల ఉపేంద్ర, ఫైబర్ చందు, సెల్ పాయింట్ చాంద్ బాషా, కోటవీధి షేక్షా,పాల్గొన్నారు.

## ట్రాక్టర్ తిరగబడి రైతు దుర్మరణం

**విశాలాంధ్ర-నార్పల :** మండల కేంద్రంలోని పులసనూతల గ్రామంలో పొలం దున్నుతుండగా ట్రాక్టర్ తిరగబడి రైతు మహేంద్ర (22) ఆదివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మహేంద్ర తన పొలాన్ని ట్రాక్టర్‌తో దున్నుతుండగా దిగబడడంతో అదితీసే సమయం లో ట్రాక్టర్ ముందు భాగం లేచి తిరుగబడింది. దీంతో ట్రాక్టర్ సీట్లో ఉన్న మహేంద్ర నాగళ్ల మధ్య ఇరుక్కపోయి బలమైన గాయాలై మృతి చెందాడు.

## సొంత ఖర్చుతో పారిశుధ్య చర్యలు

**విశాలాంధ్ర-డి.హీరేహాళ్:** మండలంలోని ఓబులాపురం గ్రామంలో ఆదివారం టిడిపి గ్రామ అధ్యక్ష తాయప్ప చెత్త మురికి నీటిని జేసీబీ యంత్రంతో పారిశుధ్య కార్మికుల సహాయంతో చెత్తను తొలగించారు. అలాగే ఓబులాపురం డి.హీరేహాల్ వెళ్లు ప్రధాన రహదారిలో రోడ్డుకు ఇరుపక్కల ఉన్న ముళ్ళకంచెను తన సొంత నిధులతో తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేశారు. ఈ మేరకు గ్రామస్తులు తాయప్పకు ప్రేత్యకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## హరినాథరెడ్డికి ఆటా ఎక్సెలెన్స్ అవార్డు

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం:** అనంతపురం కేంద్రంగా తెలుగు భాషా-సాహిత్య రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డికి ప్రతిష్టాత్మక ఆటా ఎక్సెలెన్స్ అవార్డు లభించింది. అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన ఆటా వేడుకల్లో ఆటా అధ్యక్షులు చల్లా జయంత్, బోర్డు సభ్యులు సతీష్‌రెడ్డి, ముదిరెడ్డి, శ్రీకాంత్, సాయినాథ్ తదితరులు డా. హరినాథరెడ్డికి అవార్డును అందజేశారు. తెలుగు సాహిత్యంపై ఆయన చేస్తున్న గవేషణా కార్యాచరణ, సాహితీ కార్యక్రమాల నిర్వహణ, భాషాభివృద్ధికి అందిస్తున్న సేవలను వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆటా అధికార పత్రిక అమెరికా భారతికి లిటరరీ కో-ఆర్డినేటర్‌గా డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డిని నియమించినట్లు ఆటా ప్రకటించింది.

## కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య

**విశాలాంధ్ర-యాడికి :** మండల పరిధిలోని గుడిపాడు గ్రామానికి చెందిన బోయ శ్రీనివాసులు(35) శనివారం రాత్రి ఇంటిలో ఫ్యానుకు ఉరేసుకొని మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గుడిపాడు గ్రామానికి చెందిన శ్రీనివాసులు లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తుండేవాడు. కొంత కాలంగా కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు భార్గవి

**విశాలాంధ్ర-ఉరవకొండ :** వజ్రకరూరు మండలం చిన్న హెూతూరు ప్రభుత్వం హైస్కూల్ విద్యార్థిని భార్గవి జాతీయస్థాయి కోకో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, పీఈటీ ప్రభాకర్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19 నుంచి 21 తేదీలలో ప్రకాశం జిల్లా జె.పంగులూరులో జరిగిన అండర్ 18 రాష్ట్రస్థాయి కోకో పోటీలలో అత్యంత ప్రతిభ కనపరచడంతో ఈనెల 31 నుండి జనవరి 4 వ వరకు బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ టీంకు ఎంపికైనట్లు తెలిపారు. గ్రామస్తులు అభినందించారు.

## 2025 అన్నదాతలకు చీకటి సంవత్సరం

**విశాలాంధ్ర-గుంతకల్లు:** కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు చీకటి సంవత్సరమని వైసీపీ రైతు విభాగం గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షులు బాబురావు ఆదివారం ప్రకటనలో మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం 2025 సంవత్సరం సాగు రంగాన్ని, రైతులను సంక్షోభంలోకి నేటిందని అన్నారు. రైతులకు మద్దతు కరువు వరి, మిర్చి,ఉల్లి,టామెటా వంటి పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు రాష్ట్ర వ్యాప్తంగా అక్షరాలా రూ.25 వేల కొట్లా మేర సంపద నష్టం కలిగిందని అన్నారు.రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని, అన్నదాత సుఖీభవ పథకం హామీని తుంగలో తొక్కరని, జిల్లాలో రైతులకు పంటలు పండక, గిట్టుబాటు ధరలు లేక వలసలు వెళుతున్నారు అన్నారు. హామీలను అమలు చేయాలనీ లేని పక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## విశ్వేశ్వరెడ్డి పట్ల వ్యాఖ్యలు తగవు

**విశాలాంధ్ర-విడపనకల్లు :** బడుగు, బలహీన వర్గాల కుటుంబాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చరిత్ర వై.విశ్వేశ్వర్ రెడ్డి వంశానిది అని, ఆయన పట్ల టిడిపి నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని వైసీపీ నాయకులు అన్నారు. జనార్దనపల్లి గ్రామంలో శనివారం పిఏసి సభ్యులు వై.విశ్వేశ్వర్ రెడ్డి మీద టీడీపీ పార్టీకి చెందిన పలువురు వ్యక్తిగత దూషణలకు పాల్పడిన నేపథ్యంలో ఆదివారం మండల కేంద్రంలో ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ వేల్పుమడుగు గ్రామంలో జయకుమార్ కొన్న భూమి 141 సర్వే నెంబర్ ఎండోమెంట్ భూమి అయితే రెవెన్యూ అధికారులు వన్-బి, అడంగల్, ఎండార్స్మెంట్, పట్టాదారు పాస్ బుక్ ఎలా ఇస్తారు? ఎండోమెంట్ అధికారులు ఎందుకు దీన్ని వ్యతిరేకించలేదు.. జిల్లా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఎలా ఇస్తుందన్నారు. కోర్టు నిర్ణయానికి భూమి కొన్న రైతు కట్టుబడి ఉంటారని హితవు పలికారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కరణం భీమరెడ్డి, భరత్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కురుబ రమేష్, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, కురువ కార్పొరేషన్ మాజీ స్టేట్ డైరెక్టర్ గోవిందు, యూత్ విభాగం అధ్యక్షుడు వన్నూరు స్వామి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సుంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఉమాశంకర్ పాల్గొన్నారు.

## 2 నుంచి భూముల రీ సర్వే..

**విశాలాంధ్ర-కూడేరు :** మండల పరిధిలోని కమ్మూరు,గోటుకూరు, మరుట్ల గ్రామాల రెవెన్యూ పరిధిలో జనవరి 2వ తేదీ నుండి, రీ సర్వే జరుగుతున్నందువలన గ్రామ సభల ద్వారా ప్రజలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ తెలియజేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రైతులకు భూములు, హద్దులు కొలతల నిమిత్తం రెండు రోజులు ముందే నోటీసులు ద్వార తెలియజేస్తామని, తప్పకుండా హాజరై సర్వే టీమ్‌కు కచ్చితంగా డాక్యుమెంట్లను అందజేయాలని కోరారు.

## క్వారీతో ముదిగల్లు గ్రామస్తులు బెంబేలు

### బావుల్లో అడుగంటిపోతున్న నీరు ..ఎమ్మెల్యే గారూ న్యాయం చేయాలి..



**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్:** కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన క్వారీ కారణంగా గడిచిన పది సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అయినా అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్పందించి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

గ్రామానికి సమీపంలో ఓ మాజీ ప్రజాప్రతినిధి ఏర్పాటు చేసిన క్వారీ వల్ల చుట్టుపక్కల రైతుల బోరు బావులు ఎండిపోవడంతో పాటు, తాగునీటి సమస్య తీవ్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గతంలోనే తహసీల్దార్ భాస్కర్‌కు, ఆర్డీవోకు, మైన్స్ శాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు విన్నవించినప్పటికీ ఏ ఒక్క అధికారీ కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. గ్రామంలో నాలుగు చక్రాల వాహనం వెళ్లలేని స్థితిలో రహదారులు ధ్వంసమై ఉండగా, ప్రతిరోజూ 20కి పైగా టిప్పర్లు గ్రామం గుండా వేగంగా దూసుకెళ్లడం వల్ల ప్రజలు ప్రమాద భయంతో జీవించాల్సి వస్తోందన్నారు. ప్రశ్నిస్తే దళితులమని చెప్పుకుంటూ, క్వారీ యజమాని అల్లుడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇళ్లలో కూడా పగుళ్లు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. అయినా ఈ అక్రమ క్వారీపై చర్యలు తీసుకునే నాధుడు లేకపోవడం బాధాకరమని అన్నారు. క్వారీ యజమాని ధనబలం, అధికారుల మద్దతుతో చట్టాలను అతిక్రమిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు న్యాయం చేయగలిగేది ఎమ్మెల్యే సారే అని ఆశాభావం వ్యక్తం చేశారు. వెంటనే క్వారీపై విచారణ జరిపించి, అక్రమాలను నిలిపివేసి, గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## విద్యతోనే కురుబల ఉన్నతి సాధ్యం : మంత్రి సవిత

### మంత్రి సవితమ్మ

**విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం :** కురుబలు అన్ని రంగాల్లో రాణించాలని విద్యతోనే అభివృద్ధి సాధ్యమని" అని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ స్పష్టం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ అభినందన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆదివారం అనంతపురం గుత్తి రోడ్డు కనకదాసు కళ్యాణ మండపంలో ఘనంగా జరిగిన ఈ సభలో నూతన ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినవారు, పదోన్నతి పొందినవారు, పదవీ విరమణ పొందినవారు, నీట్, జెఇఇ పరీక్షల్లో గొప్ప ప్రతిభ చూపిన 104 మందికి మంత్రి సవితమ్మ అవార్డులు ప్రదానం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ కురుబ కులస్తులు విద్య, ఉద్యోగం, వ్యాపారం రాజకీయం - అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలన్నారు. కురుబ కులస్తుల చిరకాలంగా ఎదురుచూస్తున్న శ్రీ భక్త కనకదాసు జయంతిని అధికారకంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించదానికి శాశ్వత జీవో కూడా విడుదల చేశామన్నారు. అదేవిధంగా గుడికట్ల పూజారుల గౌరవేతనం ధూప దీప నైవేద్యాలకు, అందచేయబోతున్నామన్నారు. ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా వివరాలు సేకరిస్తున్నామన్నారు.విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమని ఐక్యమత్యంతో కురుబలు మెలగాల్సిన అవసరముందన్నారు. కురుబ, సామాజిక వర్గీయుంతా ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విద్యతోనే పేదరికం దూరమవుతుందని, అన్ని రంగాల్లోనూ ఉన్నతి సాధ్యమవుతుందని తెలిపారు. కురుబ పేద విద్యార్థులకు అండగా నిలుద్దామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ బి.కె.పార్థసారథి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, బల్లె శివ బాల, మాజీ మేయర్ రాగే పరుశురాం, బోరంపల్లి ఆంజనేయులు, కృష్ణమూర్తి, తుప్పటి ఈశ్వరయ్య, కాణిపాక ఆలయ కమిటీ మెంబెర్ వసంతమ్మ, ఉద్యోగ సంఘం నాయకులు, నాగార్జున పద్మావతమ, నాగరాజు, బండి నాగభూషన, కె.సి.రామన్న హాస్పిటల్ డాక్టర్ మహేష్, ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు పద్మావతమ్మ కురుబ కులస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారధి విశాలాంధ్ర జాతీయ దినపత్రిక

### పుట్లూరు సింగిల్ విండో అధ్యక్షులు గోవర్ధన్ రాజు

**విశాలాంధ్ర-శింగనమల:** పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలో సింగిల్ విండో అధ్యక్షులు గోవర్ధన్ రాజు, సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య, టిడిపి సీనియర్ నాయకుడు లింగమూర్తి, విశాలాంధ్ర శింగనమల నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి శంకర్, ఆధ్వర్యంలో ఆదివారం విశాలాంధ్ర జాతీయ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు గోవర్ధన్ రాజు, పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ, విశాలాంధ్ర జాతీయదినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తోందన్నారు. నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం పాటుపడుతోందని కొనియాడారు. నిరంతరం ప్రజల పక్షాన గళం విప్పుతోందన్నారు. విశాలాంధ్ర జాతీయ దినపత్రిక స్వాతంత్రానికి ముందు ప్రారంభించారని, నేటికీ 74వ వసంతంలోకి అడుగుపెడు తోందని, విశాలాంధ్ర జాతీయ దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. కార్యక్రమంలో లింగరాజు, రాముడు, గురుమూర్తి, విజయకుమార్, నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

### విశాలాంధ్ర నూతన క్యాలెండర్ -2026 ఆవిష్కరణ

**విశాలాంధ్ర-యాడికి:** మండల కేంద్రంలోని యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ నివాసం వద్ద ఆదివారం సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ సిపిఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర సమరయోధులు ఎద్దుల సూర్యనారాయణరెడ్డి, సామాజికవేత్త, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు జూటూరు అబ్దుల్ రజాక్ రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఓ.బిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య విశాలాంధ్ర విలేఖరి మహమ్మద్ ఫరూక్ 2026 క్యాలెండర్లను ఆవిష్కరించారు. జూటూరు మహమ్మద్ రఫీ ,జుటూరు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ 74 సంవత్సరాల నుండి నిరుపేద బడుగు బలహీన ప్రజా పక్షాన నిలుస్తూ ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తోందని విశాలాంధ్ర దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘువ మాజీ ఎంపిటిసి పోసా బాల చౌడయ్య జనసేన మండల అధ్యక్షులు కోడి సునీల్ కుమార్, జనసేన మండల ఉపాధ్యక్షులు జాకీర్ హుస్సేన్, సిపిఐ సీనియర్ నాయకులు నబి రసూల్, గరిడి శివన్న, సూర్యనారాయణ,, సుబ్బారావు జూటూరు బ్రదర్స్ డాక్టర్ అర్షద్, ఇండస్ట్రియల్ యజమానులు ఫిరోజ్ ,మహబూబ్ రబ్బాని, సర్దార్ ప్యూర్ హ్యాండ్లూమ్ సిల్క్ శారీస్ మ్యానుఫ్యాక్చరర్ యజమాని గన్నే రమేష్‌శివ, బత్తుల ప్రసాద్ పాల్గొన్నారు

## రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్‌గా రాయదుర్గం ప్రాంత వాసి గాజుల ఆదెన్న



**విశాలాంధ్ర -రాయదుర్గం:** మండలంలోని కెంచానపల్లి గ్రామానికి చెందిన రైతు కుమారుడు గాజుల ఆదెన్న, న్యాయవాద వృత్తిలో అందరి మన్ననలను పొంది తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనను రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్‌గా నియమించారు. ప్రధాన సమాచార కమిషనర్‌గా న్యాయవాది వజ్జా శ్రీనివాసరావు, నలుగురు సమాచార కమిషనర్లు గా గాజుల ఆదెన్న,రవి యాదవ్, పి ఎస్ నాయుడు,వి ఎస్ కె చక్రవర్తి ల నియామకాన్ని ఖరారు చేశారు. వీరిలో ఆదెన్న,రవి యాదవ్, పీఎస్ నాయుడు న్యాయవాదులు కాగా, వి ఎస్ చక్రవర్తి సీనియర్ పాత్రికేయుడు. ప్రస్తుతానికి ఒక ప్రధాన కమిషనర్,నలుగురు కమిషనర్లతో నియామక ప్రక్రియను ముగించారు.సీఎం నేతృత్వంలోని సెలెక్ట్ కమిటీ ఇప్పటికే వీరి పేర్లను ఖరారు చేయగా, ఈ నియామకాలకు సంబంధించిన ప్రక్రియ ఫైలు జీఏడీ(జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్) నుంచి గవర్నర్ కు వెళ్లగా శనివారం రాత్రి ఆమోదించినట్లు తెలిసింది. ఈ నియామకం రాయదుర్గం ప్రాంతవాసులకు గర్వకారణంగా మారింది. రైతు కుటుంబానికి చెందిన గాజుల గోవిందప్ప, గాజుల ఎర్రమ్మలకు ఐదవ సంతానంగా జన్మించిన ఆదెన్న, స్వగ్రామంలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసుకుని పై చదువుల కోసం అనంతపురం వెళ్లారు. ఎంతో కష్టపడి న్యాయవాద విద్యను పూర్తి చేసుకుని ప్రారంభంలో ఒక వైపు వ్యవసాయం చేస్తూనే న్యాయవాద వృత్తిలో స్థిరపడ్డారు. రాయదుర్గం ప్రాంతవాసులు జిల్లా కేంద్రంలో కనిపించినప్పుడు చిరునవ్వుతో వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకునేవారు. వారికి కావాల్సిన తగు న్యాయ సలహాలు,సూచనలు చేసేవారు.తెలుగుదేశం పార్టీ పై అమితమైన అభిమానం పెంచుకున్న ఆదెన్న పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను నిబద్ధతతో నిర్వహించేవారు. గతంలో ఓబులాపురం మైనింగ్ అక్రమాలపై పార్టీ ఉద్యమ సమయంలో గాలి జనార్దన్ రెడ్డి చంద్రబాబు పై రాయదుర్గం కోర్టులో వేసిన పరువు నష్టం కేసులో చంద్రబాబు తరపున వాదించి విజయం సాధించారు. ఈ కేసు కొట్టివేయబడడంతో చంద్రబాబు చేత 'శభాష్' అనిపించుకున్నారు. కాలక్రమేణా పాణ్యం నియోజకవర్గ ఇంచార్జ్‌గా, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్‌గా, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పలు సేవలు అందించారు. పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదెన్న పేరును ఖరారు చేశారని తెలియడంతో స్వగ్రామం కెంచానపల్లిలో తోటి స్నేహితులు గ్రామస్తులందరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## హెచ్ఎల్‌సి కాలువలో చెత్తాచెదారం

**విశాలాంధ్ర-కణేకల్లు:** హెచ్ఎల్సి ప్రధాన కాలువలోని రామనగర్ దగ్గర గల ప్రాంతంలో ఉన్న కాలువ స్వెటర్లో దగ్గర చెత్తా చెదారం జంతు కళేబరాలు పేరుకుపోవడంతో దుర్గంధం వెదజెల్లుతున్నదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 15 రోజులు అవుతున్న హెచ్.ఎల్.సి అధికారులు, పంచాయతీ అధికారులు సైతం ఇవేవీ పట్టనట్టు వ్యవహరించడం పరిపాలన నిర్లక్ష్యానికి అర్థం పడుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. చెత్తాచెదారం కళేబరాలు పేరుకు పోవడం వల్ల రోగాలు ప్రబలే అవకాశం ఉందంటున్నారు. అధికారులు హెచ్ఎల్సీ కాలువను శుభ్రపరచి స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని కోరుతున్నారు.

## భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర

**విశాలాంధ్ర-శింగనమల :** మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదివారం కలియ తిరిగి ప్రజలను నేరుగా కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలలో మద్యం సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్, తదితర వ్యర్థాలుతో నిండి, దుర్గంధమయంగా ఉండటాన్ని రహదారులపై చెత్తచెదరం పేరుకుపోవడాన్ని గమనించారు. వెంటనే పరిశుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రైనేజీలు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రతగా ఉండేందుకు ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలన్నారు. డ్రైనేజీలలో ఘన పదార్థాలు, ప్లాస్టిక్ ప్యాకెట్లు, ఆకు కూరల పుల్లలు, చెత్త చెదారాలను వేయకుండా, చెత్త సేకరణ వాహనం వచ్చినప్పుడు చెత్తను అందజేయాలని కోరారు.రహదారుల్లో ఉన్న కిరాణా, టిఫిన్ సెంటర్లలో, ఇతర షాపుల వద్దకు నేరుగా వెళ్లి, తప్పనిసరిగా డస్ట్ బిన్‌లను మెయిన్‌టెయిన్ చేయాలని సూచించారు.

## శిలాఫలకం ధ్వంసం వెనుక ఎవరి హస్తం ఉందో,, ?

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** మండలంలోని గోవిందవాడ గ్రామంలో బీసీ కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించేందుకు గత వైసీపీ ప్రభుత్వంలో దాతల సహాయంతో రస్త కోసం స్థలం కొనుగోలు చేసి దాతల పేర్లుతో ఏర్పాటు చేసిన శిలాఫలకం శనివారం రాత్రి ధ్వసం చేశారు. వైఎస్ఆర్ విగ్రహం నుంచి వేప చెట్టు కట్ట వరకు బీసీ కాలనీకి అవసరమైన రోడ్డుకోసం రస్తాని ఇతరుల నుంచి భూమిని కొనుగోలు చేసి ఆ కొనుగోలుకు సహకరించిన దాతల పేర్లతో స్థానికులు శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఆ శిలాఫలాకాన్ని ధ్వంసం చేయడంపై ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇదిలా ఉండగా ఇటీవలే రెవెన్యూ అధికారులు గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాల స్థలాన్ని స్వాధీనం చేసుకుని బోర్డు ఏర్పాటు చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే రెవెన్యూ స్వాధీనం శిలాఫలక ధ్వంసం మధ్య ఏమైనా సంబంధం ఉందా? అన్న ప్రశ్నలు గ్రామంలో వినిపిస్తుంది ప్రభుత్వ భూములు, ప్రజా సౌకర్యాలకు సంబంధించిన అంశాల్లో స్పష్టత లేకపోవడం స్థానికుల అభిప్రాయాలను పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రజా అవసరాల కోసం భూమిని ఇచ్చిన దాతల మనోభావాలను దెబ్బతీసేలా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## మన యాడికి పరిశుభ్రత- మనందరి బాధ్యత

### పాల్గొననున్న ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి

**విశాలాంధ్ర-యాడికి :** మండల కేంద్రంలో మన యాడికి పరిశుభ్రత- మనందరి బాధ్యత కార్యక్రమంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సోమవారం పాల్గొన్న ఉన్నట్లు టిడిపి నాయకులు ఆదివారం తెలిపారు. యాడికిలోని పురవీధుల గుండా కాలనీలలో పెరుగుపోయిన చెత్తను కాలువలను పరిశుభ్రం చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు.ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పెద్ద ఎత్తున జేసీబీలు, ట్రాక్టర్లు, డోజర్లతో యాడికి క్లీనింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు యాడికి పట్టణ ప్రజలు పాల్గొనాలని టీడీపీ నాయకులు తెలిపారు.

## వడ్డెర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**విశాలాంధ్ర-తాడిపత్రి:** పట్టణంలోని యల్లనూరు రోడ్డులో ఉన్న వడ్డెర యువజన సంఘం కార్యాలయం వద్ద ఆదివారం వడ్డెర యువజన సంఘం నాయకులు ఆధ్వర్యంలో 2026 సంవత్సరం నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ తాడిపత్రి వడ్డెర కులస్తులకు అడ్వాన్స్ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా వడ్డెర కులాభివృద్ధే ధ్యేయంగా అందరూ కలసికట్టుగా కృషి చేస్తామని పిలుపునిచ్చారు. అలాగే వడ్డెర కులస్తులకు ఎవరికైనా ఏవైనా సమస్యలు వచ్చిన ఎడల వడ్డెర యువజన సంఘానికి తెలియజేస్తే, తమ వంతు కృషి చేసి సహాయ సహకారాలు అందిస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పీట్ల శ్రీరాములు, కేతన గంగాధర్, మంజుల వెంకట యోగేష్, పీట్ల గోవర్ధన రామ్, సంపంగి నాగరాజు, సంపంగి నాగలింగ, మక్కల రాముడు, దేరంగుల హరి కృష్ణ, పీట్ల పవన్ సురేష్ కుమార్, వల్లెపు చిన్న భయన్నా, పీట్ల శివ, దేరంగుల సుదర్శన్, సంపంగి ధనుంజయ, సంపంగి వెంకట రాముడు, కుంచపు నాగేంద్ర, మంజుల నాగ భాస్కర్, మంజుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌కు హాస్యభారతి పురస్కారం

**విశాలాంధ్ర-అనంతపురం టౌన్:** స్థానిక వివేకానంద యోగ భవన్ వేదికగా జరిగిన హాస్యభారతి కార్యక్రమం ఆద్యంతం నవ్వులు పూయించింది. ఆదివారం హాస్యరచయిత తరిమెల అమరనాథరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యమానికి యోగకేంద్రం అధ్యక్షులు ఎం. రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మానవతా కో కన్వీనర్ సలీం మాలిక్, జనప్రియ కవి ఏలూరు యంగన్న, ద్విభాషా కవి జూటూరు షరీఫ్, సుధాకరమూర్తి, రియాజుద్దీన్, తెలుగు భాషా వికాస ఉద్యమ నాయకులు డాక్టర్ జగర్లపూడి శ్యామసుందరశాస్త్రి, యోగకేంద్రం ప్రతినిధి దివాకర్, రచయితలు జీఎల్ఎన్ ప్రసాద్, టీవీరెడ్డి, జాఫర్ మాట్లాడారు. ఒత్తిడి నిండిపోతున్న ప్రస్తుత సమాజంలో పెద్ద ఎత్తున నవ్వుకునే సందర్భాలే కరువవుతున్నాయని మానసిక ఆనందాన్ని ఆస్వాదించే హాస్యభారతి వంటి కార్యక్రమాలు తరచుగా అన్ని చోట్ల జరగాలని వక్తలన్నారు. హాస్యభారతి నిర్వాహకులు రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ... ప్రతి రెండో శనివారం వివిధ ప్రత్యేక సందర్భాలలో హాస్యభారతి జరుగుతుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దశాబ్దాలుగా అందరినీ నవ్విస్తున్న శ్రీధర్‌కు హాస్యభారతి పురస్కారాలు అందించి సత్కరించారు.

## లీప్ క్రికెట్‌లో ఉపాధ్యాయుల విజయం

### జిల్లా విజేతలకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సన్మానం

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'లీప్' క్రికెట్ పోటీల్లో జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన బ్రహ్మసముద్రం ఉపాధ్యాయ క్రికెట్ జట్టుకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ఘన సన్మానం నిర్వహించారు. స్థానిక ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుందుర్పి ఎంఈఓ తిప్పేస్వామి, ఉపాధ్యాయుడు అశోక్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు మెమెంటోలు, శాలువాలతో సత్కరించారు. కెప్టెన్ ఎంబీ హరి కృష్ణ నాయకత్వంలో సమష్టి కృషితో ఆడిన జట్టు జిల్లా స్థాయి టైటిల్‌ను కైవసం చేసుకుంది. బోధనతో పాటు క్రీడల్లోనూ ఉపాధ్యాయులు రాణించడం గర్వకారణమని వక్తలు పేర్కొన్నారు. హరి కృష్ణ (కెప్టెన్), మహేష్ కుమార్ (వైస్ కెప్టెన్), జగదీశ్ కుమార్, జె. రామాంజినేయులు, రఘునాథ్, కె. విజయ్ కుమార్, శశి కుమార్, ఎన్. రాజశేఖర్, విశ్వనాథ్, హుస్సేన్ సాహెబ్, చంద్రశేఖర్, ఎం. ప్రవీణ్ కుమార్, కార్తిక్, వై. చంద్రశేఖర్, చంద్రమౌళిలను సన్మనించారు. రాష్ట్రస్థాయిలోనూ విజయం సాధించి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని అతిథులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సురేష్ కుమార్, సభ్యులు తిప్పేస్వామి, లక్ష్మన్న, ఆది ఆంధ్ర తిప్పేస్వామి, మురళి, అజయ్, శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై నబి రసూల్‌కు ఘన సన్మానం

**విశాలాంధ్ర-బొమ్మనహల్:** జిల్లాలో అక్రమ ఆయుధాల ముఠా అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన బొమ్మనహల్ ఎస్ఐ నబి రసూల్ ఎస్పీ చేతుల మీదుగా ప్రతిభ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. దాంతో ఆదివారం బొమ్మనహల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై నబీ రసూల్‌ను హరే సముద్రం మాజీ సర్పంచ్ పల్లె తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఎస్సైని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామకృష్ణ, గోవిందు, గోవప్ప విజయ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com కర్నూలు, సోమవారం 29, డిసెంబర్ 2025



# జిల్లా కేంద్రంలో రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు..

- చిన్న సన్న కారు రైతుల ప్రయోజనం
- కలెక్టర్ శ్యాం ప్రసాద్

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** జిల్లాలో రైతులకు సులభంగా, వేగవంతంగా రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రెవెన్యూ క్లినిక్" కేంద్రాన్ని 29న జిల్లా కేంద్రంలో ప్రారంభిస్తున్నామని కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదివారం కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిటవపారు. ఈ మేరకు కార్యక్రమ ఏర్పాట్లు గురించి జిల్లాలోని రెవిన్యూ డివిజినల్ అధికారులు, తహసిల్దార్లతో ఆదివారం జూమ్ వీడియో కాన్ఫరెన్సులో దిశా నిర్దేశం చేసారు. ఈ రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా అడంగల్ సవరణలు, మ్యుటేషన్, 1 బి మంజూరు, పట్టాదారు పాసు పుస్తకాలు, అసైన్మెంట్ సమస్యలు, చుక్కల భూమి, ఎస్ఇసి 22ఏ తొలగింపు, ఇంటి స్థల మంజూరు, రాస్తా సమస్యలు, భూ సేకరణ చేసిన భూములకు నష్టపరిహారం, స్మశాన సమస్యలు, సర్వే కొలతలు, జాయింట్ ఎల్పిఎం వంటి భూమి సంబంధిత సమస్యలకు నాలుగు డివిజినల్ వారిగా కౌంటర్లను ఏర్పాటు చేసి సాధ్యమైనంత వరకు అదే రోజు పరిష్కారం చూపించాలని ఆదేశించారు. రెవిన్యూ క్లినిక్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా సమస్యలను పరిష్కరిస్తా మని తెలిపారు.

ప్రభుత్వం చిన్న /సన్న కారు రైతుల ప్రయోజనాల కోసం చేసిన సాదాబైనమా (రిజిస్ట్రేషన్ కాని) భూమిలపై హక్కుల కోసం చేసిన ఉత్తర్వులకు ప్రచారము కలిపించవలసిందిగా ఆదేశించారు. పోతి కేసులందు భాగ పరిష్కారం డాకుమెంట్లపై స్టాంప్ ద్యూటీని వంద రూపాయలు ప్రభుత్వం ఉద్దేశించింది. ఈ అవకాశం అందరు ఉపయోగించు కోవాలని తెలిపారు. కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని జనవరి02 నుండి 09 వరకు జిల్లావ్యాప్తంగా ప్రజా ప్రతినిధుల సమక్షంలో చేపట్టవలసిందిగా ఆదేశించారు.

# యాదవులు రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి

## యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంగళరావు యాదవ్

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** యాదవుల రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంగళరావు యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం సాయి ఆరామంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం అఖిల భారతయాదవ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంగళరావు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో కృష్ణమందిరం నిర్మాణం జరిగేలా ఆయా ప్రాంతాలలో గల యాదవులు రాజకీయ పార్టీ నాయకులపై ఒత్తిడి చేయాలని కోరారు. గ్రామాలలో మూడు నాలుగు శాతం ఉన్న కులాలవారు పదవులు పొందుతున్నారు కానీ బీసీలలో అత్యధిక జనాభా గల యాదవులు రాజకీయంగా ఎందుకు అభివృద్ధి సాధించలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో దాదాపు 70 లక్షల మంది యాదవులు ఉన్నారని జనాభా ప్రాతిపదికన దాదాపు 25 అసెంబ్లీ స్థానాలు, నాలుగు పార్లమెంట్ స్థానాలు యాదవులకు రావాల్సి ఉందన్నారు. రాజకీయ పార్టీలు యాదవులను ఓటు బ్యాంకుకు మాత్రమే వాడుకుంటున్నాయని, కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో యాదవులకు ఒక్క మంత్రి పదవి మాత్రమే లభించిందని, నేడు బిజెపి ప్రభుత్వంలో నలుగురికి మంత్రి పదవులు లభించాయన్నారు. కేంద్రంలో యాదవులకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటుచేసి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం యాదవులకు తగినన్ని సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కలియుగ వెంకటేశ్వరని నిలయమైన తిరుమలలో యాదవ కులానికి చెందిన శరభయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి మండలం నుంచి యాదవ కులస్తులు ఎన్నికలలో పోటీ చేయాలన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం యాదన్న పథకం అమలు చేయబోతున్నదని తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం జాతీయ. వైస్ ప్రెసిడెంట్ అన్నా రామచంద్ర యాదవ్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్, యాదవ్ సంఘం జిల్లా కార్యదర్శి ఉమాపతియాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా యోగివేమన సంతర్పణ

**విశాలాంధ్ర-గాండ్లపెంట :** మండలంలోని కటారుపల్లి గ్రామంలో యోగివేమన సంతర్పణ కార్యక్రమాన్ని పీఠాధిపతి నంద వేమారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యోగివేమన విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యోగివేమన బోధించిన సమానత్వం, మానవత్వం, నైతిక విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి జీవించాలన్నదే వేమన సందేశమని పేర్కొన్నారు. వేమన పద్యాలు సామాన్య ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యేలా ఉండి, సమాజ సంస్కరణకు దోహదపడతాయన్నారు. అదేవిధంగా సర్వజన సంతర్పణ (అన్నదానం) నిర్వహించగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వేమన పద్యాల పారాయణం, వాటి భావ వివరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, లాయర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, శివప్రసాద్, గోపీనాథ్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, భార్గవారెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఓడీసీ చెరువు ఎస్ఐ

**విశాలాంధ్ర-ఓడిసి రూరల్:** విశాలాంధ్ర నూతన క్యాలెండర్‌ను ఓడి చెరువు ఎస్సై మల్లికార్జున రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజానికి పత్రికలు ఎంతో అవసరమన్నారు, పత్రికలలో మంచి చెడులను రాయగలిగే పాత్రికేయ వృత్తి కూడా ఎంతో గౌరవప్రదమైనదని అన్నారు, విశాలాంధ్ర పత్రిక నిష్పక్షపాతంగా ప్రజల పక్షాన ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగరాజు, మున్ని శంకర గంగాధర నాయక్, టిడిపి నాయకులు జవిలి బాబా, విశాలాంధ్ర విలేఖరి కంచి రమణప్ప పాల్గొన్నారు.

# నూతన రూరల్ సిఐకు శుభాకాంక్షలు

**విశాలాంధ్ర-ముదిగుబ్బ :** మండల రూరల్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీతను ఆదివారం సిపిఐ మండల నాయకులు ఆదివారం కలసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, మండల సహాయ కార్యదర్శి తిప్పయ్యల ఆధ్వర్యంలో ఆ పార్టీ స్థానిక నాయకులు గంగిరెడ్డిపల్లి నాయుడు, రాధాకృష్ణ, సోంపల్లి భాస్కర, లింగుట్ల వెంకట రాముడు, నారాయణ కలసి మండలంలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించారు, ప్రజలకు న్యాయం జరిగేలా కేసులు పరిష్కారం చేయాలని కోరారు.

# క్రీడాకారిని దీపికకు సన్మానం..

**విశాలాంధ్ర-అగళి :** టి-20 క్రికెట్ వరల్డ్ కప్ కెప్టెన్ దీపికను ఆదివారం మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో బెంగుళూరులోని ఆమె అకాడమీలో కలిసి ఘనంగా సన్మానించారు. అమరాపురం మండలం, హేమావతి గ్రామపంచాయతీ పరిధిలోని తంబాలహట్టి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన కుమారి టి.దీపిక యాదవ్ ప్రపంచస్థాయి అంధ మహిళల టి-20 క్రికెట్ వరల్డ్ కప్‌లో భారత జట్టుకు సారథ్యం వహించి అద్భుత విజయాన్ని దేశానికి అందించిన సందర్భంగా ఆగలి మండల ప్రధాన కార్యదర్శి డి.విశ్వనాథ్ యాదవ్,మధుడి గొల్లహట్టి, ఇరిగేపల్లి గొల్లహట్టి యువకులు కొనియాడారు. విశ్వనాథ్ యాదవ్ మాట్లాడుతూ దీపిక చూపులేకపోయినా ప్రపంచస్థాయి అంధ మహిళల టి-20 క్రికెట్ వరల్డ్ కప్‌లో విజేతలుగా నిలిచి దేశానికే వన్నె తెచ్చారాని కొనియాడారు.

# టీడీపీ ఉపాధ్యక్షురాలు రత్నమ్మకు సన్మానం

**విశాలాంధ్ర-అమరాపురం:** అమరాపురం సీనియర్ టీడీపీ నాయ కుడు కె.నరసింహమూర్తి సతీమణి రత్నమ్మను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురా లుగా నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానవర్గం ప్రకటించడంతో అమరాపురం మండల వి.అగ్రహారం పంచాయతీ ముఖ్య నాయకులు ఘనంగా పూలమాల, శాలువా తో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వి.అగ్రహారం పంచాయతీ సర్పంచ్ ధనుంజయ్, టీడీపీ సీనియర్ నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

# చెత్త సేకరణ షెడ్డు పరిశీలన

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** సానేవారిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చెత్త సేకరణ షెడ్డును అనంతపురం సీఈఓ శివశంకర్ పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ విధానాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి డి.ఓ శకుంతలమ్మ, డిప్యూటీ ఎంపీడీవోమంజులదేవి , పంచాయతీ సెక్రటరీ బాబ్జాన్ పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ సీఈఓ ను మండల అధికారులను బండి మల్లికార్జున సన్మానించారు. అలాగే సానేవారిపల్లి, స్థానిక నాయకులు గుత్తా సూర్యనారాయణ, కార్తీక్, పవన్ కుమార్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కురుబలు అన్ని రంగాల్లో రాణించాలి

## పీసీసీ ఉపాధ్యక్షులు కేటీ శ్రీధర్

**విశాలాంధ్ర-పరిగి :** మండల పరిధిలోని కాలువ పల్లి గ్రామం నందు ఆదివారం శ్రీ భక్త కనకదాస జయంతిని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ఉపాధ్యక్షులు ఏఐసీసీ మెంబర్ కెటి శ్రీధర్ పాల్గొని భక్త కనకదాస విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ కురుబ కులస్తులు అన్ని రంగాలలో బాగా రాణించాలని విద్యలో ప్రగతి ప్రగతి సాధించాలని విద్య వలన ఆర్థిక సామాజిక రుగ్మతలు తొలగిపోతాయని కనకదాసు చేసిన సేవలు ఆయన భక్తి తత్పరుడు, వాగ్గేయకారుడు, ఆయనను ఆదర్శంగా తీసుకొని సమాజంలో మంచిగా ఆదర్శంగా జీవించడానికి కృషి చేయాలని ఇలాంటి మహానుభావులు చేసిన మార్గదర్శనాన్ని ఉపయోగించుకుని జీవించాలని కోరారు, కార్యక్రమానికి విచ్చేసినటువంటి అతిథులకు అందరికీ కనకదాస చిత్రపటాలను అందించి ఘనంగా సన్మానించారు.

# కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సవిత

**విశాలాంధ్ర-సోమందేపల్లి :** మండల పరిధిలోని రూకలపల్లి గ్రామంలో ఆదివారం కురుబ కులస్తులు కోరిక మేరకు శ్రీభక్తకనక దాసు విగ్రహాన్ని తన తండ్రి యస్ రామచంద్ర రెడ్డి జ్ఞాపకార్థం గతంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత అంద జేశారు. ఆదివారం గ్రామంలో భక్తకనకదాసు జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ కురుబ కులస్తులు చదువులలో బాగా రాణించి ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షిం చారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రూకలపల్లి కురుబ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# నవోదయలో పూర్వ విద్యార్థుల ఆనందాల సమ్మేళనం..

**విశాలాంధ్ర-లేపాక్షి :** జవహర్ నవోదయ విద్యాలయంలో రెండు రోజులుగా జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా 31 బ్యాచ్లకు సంబంధించిన 2 వేలు మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. వీరందరు వివిధ సాంస్కృతిక పోటీలు, క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థుల మధ్య వున్న స్నేహభావాలను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా వందమంది ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు వేమనారాయణ, రాజారెడ్డి, వినోద్ కుమార్ శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతు ప్రతి ఏడాది నవోదయ విద్యాలయంలో అల్యూమినియం మీట్ నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. అయితే తమ పూర్వ విద్యార్థులందరు ఈ విద్యాలయంకు, విద్యార్థులకు కొంత సహాయం చేయడం జరిగిందని. అందులో భాగంగానే ఆర్మీ ఆపరేషన్ రక్షక్లో పనిచేస్తు మృతి చెందిన లింగమయ్య కుమారుడు వెంకట్నేఖిల్ నవోదయలో 6వ తరగతి చదువుతున్నాడని. ఈ విద్యార్థికి డిగ్రీ పూర్తి చేసే వరకు అయ్యే ఖర్చు భరిస్తామని తెలిపారు. అదేవిధంగా నవోదయ విద్యాలయంలో విద్యలో ప్రతిభ కనబరస్తు అమ్మ, నాన్నా లేని ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున స్కాలర్షిప్పు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం లక్ష రూపాయలు విలువ చేసే ఐ లవ్ యు జేఎన్వి లేపాక్షి బోర్డు ఏర్పాటు చేసామని, లక్ష రూపాయలు విలువ చేసే తరగతి గదిలో ఇంటిగ్రేటెడ్డు ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు, మహబూబ్ నగర్ ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్. రిటైర్డ్ ప్రిన్సిపల్ మల్లికార్జున పూర్వ విద్యార్థి అసిస్టెంట్ కమీషనర్ మునిరామయ్య. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అశోక్ కుమార్‌కు ప్రధాన మంత్రి మోడీ విజన్ ఆఫ్ భారత్ అవార్డు

**విశాలాంధ్ర -హిందూపురం :** పట్టణానికి చెందిన విశ్వం కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అశోక్ కుమార్‌కు జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి మోడీ విజన్ ఆఫ్ భారత్ 2025 పురస్కారం అందుకున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ లోని ప్రేకాసి మినీ హాల్లో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ప్రముఖ సినిమా దర్శకులు రేలంగి నరసింహారావు, మలేషియాకు చెందిన యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్ అండ్ కల్చర్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు దేవులపల్లి పవన్ చేతులమీదుగా ఈ జాతీయ పురస్కారం అందుకొన్నారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ సామాజిక, విద్య, రక్తదానాలు వివిధ రకాల సంఘ సేవా కార్యక్రమాలు విద్యారంగంలో శిక్షణ తరగతులు నిర్వహించడం, అనాథ వృద్ధశ్రమం ద్వారా ఎంతో మందికీ వసతి భోజనం ఏర్పాటు చేయడం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి మనం ఫౌండేషన్ చైర్మన్ డా. చక్రవర్తి ఈ అవార్డుకు ఎంపిక చేసి సన్మానం చేసారన్నారు. అవార్డు ప్రధానోత్సవంలో శివ కుమార్, హైకోర్టు అడ్వకేట్ రామమూర్తి, అమ్మ ఐ అండ్ బాడీ డొనేషన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గుత్తా జ్యోష్న, జే వి. భాస్కర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రస్తుతం హిందూపురంలో కూడా మదర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనసాగిస్తామన్నారు.

# దుర్గమ్మ ఆశీర్వాదంతో ముందుకెళ్లండి

**విశాలాంధ్ర-లేపాక్షి:** లేపాక్షిలో టీడీపీ ఆవిర్భావం నుంచి కష్టపడుతున్న ప్రతి ఒక్క నాయకుడిని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గుర్తించి అవకాశాలు ఇచ్చే ముందుకు నడుపుతారని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమ నందన్ పేర్కొన్నారు.. ఆదివారం లేపాక్షిలోని టిడిపి నాయకుడు ప్రస్తుత అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్ నివాసానికి వెళ్లే ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. దుర్గా వీరభద్ర స్వాములు ప్రసాదాన్ని అందజేసి పూలమాలశాలువాలతో ఘనంగా సన్మానించారు. దుర్గాదేవి ఆశీర్వాదంతో మరింత మందికి వెళ్లాలని ఆకాంక్షించారు..

# బస్సును పునరుద్ధరించండి

**విశాలాంధ్ర-గుడిబండ :** హిందూపురం ఏపీ ఆర్టీసీ బస్ డిపో నుండి మడకశిర గుడిబండ రోళ్ల అగళి మండలాల ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా బస్సు సర్వీసులు పున ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. 20 సంవత్సరాలుగా హిందూపురం డిపో నుండి హిందూపురం వయా మడకశిర జంబలబండ గుడిబండ,మందలపల్లి, రోళ్ల, మధుడి తదితర గ్రామాల మీదుగా ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఎం రాయపురం వెళ్లి రాత్రి 9 గంటలకు చేరుకోనేదని ఉదయం 5 గంటలకు అక్కడి నుండి బయలుదేరి ఎం.రాయపురం వయా హిందూపురం కు చేరుకునేదని తెలిపారు.

# నేడు మత్తు పదార్థాల అనర్థాలపై సదస్సు

**విశాలాంధ్ర-గోరంట్ల:** శ్రీ సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం "మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహనా సదస్సు" ను గోరంట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఉదయం 10.00 గంటలకు నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు జి ఎం సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోరంట్లలోని వివిధ విద్యా సంస్థల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ ఆవరణలో మానవహారం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా క్రియేటర్ కృష్ణ మోటివేషన్ కార్యక్రమానికి పోలీస్ శాఖ, ఈగల్ టీం వారు స్థానిక తహశీల్దార్, ఎమ్‌డిఓ వైద్యాధికారులు మహిళా శిశు సంక్షేమ అధికారులు మెడికల్ డ్రగ్గిస్ట్ సహకారంతో జయప్రదం చేయాలని కోరారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ఎస్పీ

**విశాలాంధ్ర-లేపాక్షి:** లేపాక్షి దుర్గ వీరభద్ర పాపినేశ్వర స్వాముల ఆలయాన్ని ఆదివారం మధ్యాహ్నం సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అడిషనల్ ఎస్పీ అంకిత సందర్శించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆలయంలో ఆహ్వానించారు. ఆలయ విశిష్టతను చరిత్రను శిల్పకళా సంపదను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుర్గా వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాల అందుకున్నారు. వీరికి ఆశీర్వాద మండపంలో ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ ఘనంగా పూలమాలలు సెలవులతో జ్ఞాపికతో సన్మానించారు.

# ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నిక..

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** జిల్లా స్థాయి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికలు జిల్లా కలెక్టరేట్లో ఏకగ్రీవంగా జరిగాయి. ఆదివారం ఎన్నికల అధికారి ఆర్ యన్ దివాకర్ రావు ప్రకటించారు. ఈ ఎన్నికలో ఎస్ హెచ్ ఎం మైనుద్దీన్ డిప్యూటీ తహసీల్దార్ జిల్లా అధ్యక్షులుగా, డిప్యూటీ తహసీల్దార్ సబ్ కలెక్టర్ ఆఫీస్ వి గిరిధర్ అసోసియేట్ అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగింది.బి వి కల్యాణ చక్రవర్తి, పుట్టపర్తి డిప్యూటీ తహసీల్దార్ సెక్రటరీ గా, కుర్ర శ్రీకాంత్ను కోశాధికారి గా ఎన్నుకోగా, మిగిలిన సభ్యులను కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

# రేషన్ బియ్యం పట్టివేత

**విశాలాంధ్ర-ధర్మవరం:** ఎస్పీ, డి.ఎస్.పి ఆదేశాల మేరకు రాబడిన సమాచారం మేరకు ఎర్రగుంట సర్కిల్ వద్ద స్టోర్ బియ్యాన్ని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా దొంగగా కర్ణాటక కు తరలిస్తున్న ఎస్ బాబావలి అనే వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద 13,000 స్టోర్ బియ్యాన్ని, తరలిస్తున్న ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని వన్టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

**రౌడీ శీటర్లకు కౌన్సిలింగ్....** పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల రౌడీ శీటర్స్ కు, కేడీలకు, డిసీలకు, సస్పెక్ట్ వారందరికీ వన్ టౌన్ సీఐ గట్టిగా కౌన్సిలింగ్ను నిర్వహించారు. ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు వీరందరికీ చట్ట పరిధిలో జీవించాలన్న వాటిపై గట్టిగా హెచ్చరించడం జరిగిందని తెలిపారు. రాబోవు మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వీరికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది అన్నారు. ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గానీ ఏ చిన్న నేరాలలోనైనా పాల్గొన్నారని తెలిస్తే తీవ్రమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్..

**విశాలాంధ్ర-ధర్మవరం:** ధర్మవరం బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ రామలాలిత్యా వారు మరోసారి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సను సాధించారు. ఆదివారం గురువులు బాబు బాలాజీ, రామరాలిత్య మాట్లాడుతూ డిసెంబర్ 27 వ తేదీ హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన కూచిపూడి కళావైభవంలో తాము 25 మంది శిష్య బృందంతో పాల్గొని బృందనాట్యం చేసిందన్నారు. దీంతో ఆ సంస్థ వారు నాలుగుసార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ను సాధించడం జరిగిందని తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గురువులు మాట్లాడుతూ రాష్ట్ర, భారత దేశంలోని పలుచోట్ల నాట్యం ప్రదర్శించి, ఆయా రాష్ట్ర ప్రజల మండలను పొందుతూ మంచి గుర్తింపు పొందడం మా అదృష్టమని వారు తెలిపారు.

# ఏపీటీఎఫ్ సేవలు అమోఘం : మంత్రి సవిత

**విశాలాంధ్ర-పెనుకొండ:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ విద్యారంగానికి చేసిన సేవలు అమోఘమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన ఏపీటీఎఫ్ 2026 సంవత్సర డైరీ క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పి ఈ రాష్ట్రం విద్యారంగంలో పురోభివృద్ధి సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు విద్యా శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు, ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడూరు శ్రీనివాసులు, ఆర్ చంద్ర, సీనియర్ నాయకులు పి.వి. మాధవ బి.కె ముత్యాలప్ప జె. త్రిమూర్తి, జిల్లా సబ్ కమిటీ సభ్యులు ఆదిబయన్న, రవీందర్ రెడ్డి, బలరాముడు పి.శ్రీనివాసులు, రాందాస్ నాయక్, నాగరాజు అంజన మూర్తి మల్లికార్జున, నాగభూషణ గోపాల్, వెంకటరమణ నాయక్, చంద్రమౌళి శివన్న, గణేష్ సుధాకర్ రెడ్డి, సుధాకర్ రవీందర్ రెడ్డి సాయి శివ, రంగేష్ చంద్రశేఖర్,ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# విద్యుత్ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

**విశాలాంధ్ర-ధర్మవరం:** ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో, ధర్మవరం నియోజకవర్గం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అభివృద్ధి పనులు ప్రతిపాదించ బడినట్లు ఎస్ఈ సంపత్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ముఖ్యంగా చిన్న ఎత్తు శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల (పోల్స్) మార్పిడి చేయడం,ఎల్టీ / హెచ్టీ లైన్ల బలోపేతం చేయడం, అసురక్షిత , ఆటంకాలుగా ఉన్న ప్రాంతాల నుండి విద్యుత్ లైన్ల మార్పిడి చేయడం, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య వృద్ధి / కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయడం,లో-వోల్టేజ్ సమస్యల నివారణ వ్యవస్థ విశ్వసనీయత పెంపుదల చేయడం విద్యుత్ అంతరాయాలు తగ్గించడం, వోల్టేజ్ సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అవసరమైన పరిపాలనా అనుమతులు, బడ్జెట్ కేటాయింపుల కోసం చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో డీఈ కన్స్ట్రక్షన్ శ్రీధర్ రెడ్డి, డిఈ ఆపరేషన్ శివరాం, ఏడీఈ లక్ష్మీ నరసింహారెడ్డి, పట్టణంలోని ఏఈలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ధర్మవరం బాల బాలికలు ఎంపిక

**విశాలాంధ్ర-ధర్మవరం:** జాతీయ స్థాయిలో జనవరి 1 తేదీ నుండి 06 తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలో జరిగే 69 వ నేషనల్ స్కూల్ గేమ్స్ అండర్ బి19 జాతీయ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాస్కెట్బాల్ జట్టు ధర్మవరం పట్టణానికి చెందిన విజయ్ తరుణ్, బాలికల విభాగంలో కిరణ్మయి , ధర్మవరం పట్టణానికి బాస్కెట్బాల్ క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి అనంతపురం జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి తెలిపారు. గత నెల నందు విజయవాడ నగరంలో జరిగిన జిల్లా జట్లకు ప్రాతినిత్యం వహించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారు అని తెలిపారు. వీరి ఎంపిక పట్ల యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్ , ఆత్మీయ ట్రస్ట్ సభ్యులు హర్షిత్ ప్రణవ్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.ఎంపికైన క్రీడాకారులు ఆదివారం బయల్దేరి రాజస్థాన్‌కు వెళ్లారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**విశాలాంధ్ర-ధర్మవరం:** స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆదివారం ఘనంగా తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ కార్యక్రమం నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుంపర్తి పరమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, గూడు.. గుడ్డ అనే నినాదం నుండి నింగికి రాకెట్లు పంపే స్థాయికి టెక్నాలజీని, ప్రజలకు తాగునీరు, సాగునీరు, అందించి రైతంగాన్ని వికసింప చేసి, వైద్య విద్యా మౌలిక వసతులు కల్పించిందన్నారు. ప్రస్తుత బీజేపీ దేశాన్ని రాజ్యాంగాన్ని, వ్యవస్థలను నాశనం చేస్తోందని సుభిక్షమైన సంక్షేమ పాలన కోసం కలిసికట్టుగా రాహుల్‌గాంధీనీ ప్రధానమంత్రిని చేస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగంధర్, బాషా, నారాయణస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు రిషి విద్యార్థిని ఎంపిక

**విశాలాంధ్ర-ధర్మవరం :** ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్ 2025 (సీనియర్ మహిళల విభాగం)లో రిషి విద్యాలయ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని సిరి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని యాజమాన్యం తెలిపింది. ఈ పోటీలు కావలి డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించబడగా, సిరి అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఎంపికైందని డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. జాతీయస్థాయి పోటీలు మహారాష్ట్ర సోలాపూర్‌లో జరగనున్నాయని తెలిపారు. జిల్లా కార్యదర్శి జింకా ఉదయ్‌కుమార్ పాఠశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్, సీఏఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి, ఏ.ఓ రంగారెడ్డి, సిరిని అభినందించి, జాతీయస్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 29, డిసెంబరు 2025

# 12వ పిఆర్సీ కమిషన్‌ను నియమించండి

**విశాలాంధ్ర-పెనుకొండ:** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయు లకు సంబంధించి 12వ పిఆర్సీ కమీషన్‌ను నియమించి ముప్పై శాతం మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ టీచర్స్ అసోసియేషన్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు డి.మారుతి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 11వ పిఆర్సీ కాల పరిమితి 2023 జూన్ నాటికి ముగిసిందని జులై 1 2023 నుండి 12వ పిఆర్సీ అమలు కావాల్సి వుండగా రెండున్నర సంవత్సరాలు దాటినా నేటికీ కనీసం పిఆర్సీ కమీషన్ ను నియమించకపోవడం శోచనీయం అన్నారు.ఇప్పటికే మూడు డిఎలు పెండింగ్ లో వున్నాయని వచ్చే జనవరి నుండి మరోక డిఎ ఇవ్వాల్సి వుంటుందని తెలిపారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయంగా రావాల్సిన పిఆర్సీ,డిఎ లు సకాలంలో ఇవ్వకపోవడం వలన ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు.గత మూడు సంవత్సరాల నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి సరెండర్ లీవ్ బిల్లులు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బోధనేతర పనులు, యాప్‌ల భారం తగ్గించండని ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఆ దిశగా దృష్టి సారించడం లేదని, ఉన్న యాప్ లు చాలవని ముస్తాబు లాంటి అనేక కొత్త కార్యక్రమాలతో విద్యా బోధనకు తీవ్ర ఆటంకం ఏర్పడుతున్నదన్నారు.ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేసినప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు 10వ తరగతి విద్యార్థులకు 100 రోజుల కార్యాచరణ అమలు చేయడంలో భాగంగా ఇతర శాఖల అధికారులను పరిశీలకులుగా నియమించడం విద్యాశాఖను అవమాన పరచడమే అన్నారు. రాష్ట్ర నాయకులు పుల్లయ్య, యం.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ పదవీవిరమణ చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.సుమారు ముప్పై నుండి ముప్పై ఐదు సంవత్సరాల పాటు ప్రభుత్వ సర్వీస్ లో ఉండి, సుదీర్ఘ కాలం సేవలందించి పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు పదవీవిరమణ రోజే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాల న్నారు, రాష్ట్ర కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.జయకృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నరేష్ కుమార్ అసోసియేట్ ప్రెసిడెంట్ మక్కిశెట్టి కుమార్, కోశాధికారి ప్రదీప్ కుమార్ జిల్లా, డివిజన్ నాయకులు కిష్టప్ప,కె.మారుతి ,జి.శ్రీనివాసులు, దారా కిష్టప్ప, గాజుల సౌజన్య, కరిబడప్ప,ఎన్.శ్రీనివాసులు,బాబురమేష్, నరసింహ మూర్తి,లోకేష్ కృష్ణ,నాగరాజాచారి, అర్జున్, నాగార్జున ,రమేష్ నాయక్ మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మిమ్మల్ని ఎవరూ పట్టుకోరు..!

ఏపీ డిపార్ట్మెంట్కు ఎంత వాటానో..?

బెల్ట్ షాపులకు భరోసా ఇచ్చిన బ్రాందీ షాపులు

**విశాలాంధ్ర-శింగనమల:** మండల వ్యాప్తంగా శింగనమల, తరిమెల,నాయన పల్లి క్రాస్, లలో ప్రధానమైనవి మూడు బ్రాందీ షాపులు కలవు. బెల్ట్ షాపులు మాత్రం వీధికొకటి వెలిశాయి, దీన్ని అదనుగా భావించిన ప్రధాన బ్రాందీ షాపులు ఒక్కో బెల్ట్ షాపు నుండి రూ.50 వేలు వసూలు చేస్తూ వారికి మాయ మాటలు చెప్పి మిమ్మల్ని ఎవరూ పట్టుకోరు, ఏ పోలీసులు మీ జోలికి రారు, పోలీసులుపట్టుకున్నా పోలీసులుకేసులుండవు, ఎక్సైజ్ సిబ్బందికి పోలీసులకు ఒకేసారి మొత్తం అందజేస్తున్నామని, మాయమాటలతో 50వేల రూపాయలు అధికమొత్తాన్ని వసూలు చేస్తున్నారని, ఏ ఏ డిపార్ట్మెంట్కు ఎంత ముట్ట చెబు ఏపీ డిపార్ట్మెంట్కు ఎంత ముట్ట జెప్పు తారో చూడాలని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అయితే సిబ్బంది మాత్రం బెల్ట్ షాపుల జోలికెళ్ళకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో అనుమానం బలంగా వినిపిస్తోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో ఒక్కొక్క బెల్ట్ షాప్ నిర్వాహకుడి నుండి 20 వేల రూపాయలు వసూలు చేశారని, అధికారులకు డబ్బు మొత్తంఇవ్వాలని గతంలో కూడా వసూలు చేశారని, బెల్ట్ షాపులవారు వాపోతున్నారు. సంవత్సరం కూడా పూర్తికాకనే మరల 50 వేల రూపాయలు చెల్లించమంటే అప్పులు చేసి చెల్లించామని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధికొక్కటి బెల్ట్ షాపులు ఉన్నందున మందుబాబులు అధికమై సంబరాలు కూలిపోతున్నాయని, మహిళలు వాపోతున్నారు. ఈ తతంగమంతా గుట్టు చప్పుడు కాకుండా జరుగుతోందని, ప్రజలు చర్చించుకుంటున్నారు.

## టీడీపీ జిల్లా మీడియా కోఆర్డినేటర్‌కు శుభాకాంక్షలు

**విశాలాంధ్ర-ధర్మవరం:** టీడీపీ జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా ఎంపికైన దేశగాళ్ల శ్రీనివాసులను ఏపీ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు జూటూరు మహేష్ పుష్ప గుచ్ఛం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు సమస్యలు పరిష్కరిస్తూ, మరిన్ని ఉన్నత పదవులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, కొనుతురు వెంకటేష్, తీర్థప్రసాద్, నురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తున్న మెడికల్ దుకాణాలు

**విశాలాంధ్ర-అమరాపురం:** అమరాపురం మండలంలో ఉన్న మెడికల్ షాపులలో జరుగుతున్న అక్రమాలు, అధిక ధరల వసూళ్లు, నకిలీ మందుల విక్రయం ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నాయి. ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్, నిద్ర మాత్రలు, హార్మోన్ మందులు ఇచ్చి కొన్ని ఫార్మసీలు డబ్బు సంపాదనకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఔషధాలపై ప్రభుత్వం ఖరారు చేసిన ధరలకు బదులుగా కొన్ని షాపులు ఎక్స్‌ట్రా మనీ వసూల్ చేస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గడువు ముగిసిన మందులను లేబుల్స్ మార్చి అమ్ముతున్న ఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. రోగి ఆరోగ్యం కంటే లాభం ముఖ్యం అన్న ధోరణితో వ్యవహరిస్తున్న ఈ అక్రమ ఫార్మసీలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. తనిఖీలు నిర్వహించి అలాంటి లైసెన్స్ రద్దు చేయాలని,అధికారులనుకోరుతున్నారు. ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేసే మెడికల్ షాపులకు గట్టి హెచ్చరిక అవసరం, నిబంధనలు ఉల్లంఘించిన, మరియు అమరాపురంలోని కొన్ని మెడికల్ షాప్ లైసెన్స్ కూడా లేనటువంటి ఉన్నాయి. అలాంటి దుకాణాలపై కుడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

**విశాలాంధ్ర-ధర్మవరం:** ఈనెల 30వ తేదీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని ఆలయ అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర్ ప్రసాద్, ఆలే ఈవో వెంకటేశు లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి 30వ తేదీన తెల్లవారుజామున రెండు గంటల నుంచి ఉత్తర ద్వార ప్రవేశము, అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు దక్షిణ ద్వారా ప్రవేశము ఉంటుందని తెలిపారు. కేవలం ఉభయ దాతలకు మాత్రమే పాసులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మరెవ్వరికీ పాసులు ఇవ్వబడవు అని తెలిపారు. ఈ ముక్కోటి ఏకాదశి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని, విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కోనేరా చార్యులు, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## 160 మందికి ఉచిత వైద్యం

**విశాలాంధ్ర-అమరాపురం:** మండల కేంద్రమైన అమరాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆరోగ్య మైత్రి కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి రోగులు నుంచి అనూహ స్పందన లభించింది. ఈ సందర్భంగా కర్ణాటక చిత్రదుర్గం నుంచి వచ్చిన శ్రీ వ్యాధి నిపుణులు జ్యోతి విజయ్ కుమార్, 100 మంది రోగులను పరీక్షించారు. వారికి సలహాలు, సూచనలు అందించారు. ముఖ్యంగా ఐరన్ లోపంతో ప్రజలు బాధపడుతుండడం గమనించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కర్ణాటక. పావగడ నుంచి వచ్చిన వ్యాధి నిపుణులు, ఓంకార్ నాయక్ 60 మంది రోగులను పరీక్షించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. రోగులకు వైద్య ఆరోగ్యమైతి కూటమి, యూనిటీ హెల్త్ కాంప్లెక్స్ ఆరోగ్య మైత్రికూటమిమరియు చిత్రదుర్గ వారిచే ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బసవరాజు, రమేష్, అజయ్ ఆరోగ్యమైత్రి కూటమి నాయకులు మరియు ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడిగా బిల్లు కుల్లాయప్ప యాదవ్

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** భారతీయ జనతా యువమోర్చ జిల్లా అధ్యక్షులుగా బిల్లు కుల్లాయప్ప యాదవ్‌ను నియమి ంచినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం.శేఖర్ ప్రకటిం చారు. ఈ సందర్భంగా బిల్లు కుల్లాయప్ప యాదవ్ మాట్లా డుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కుల్లాయప్ప యాదవ్ మాట్లాడుతూ యువతను సంఘటితం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేసి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## 30న ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**విశాలాంధ్ర-రొళ్ళ:** మండల పరిధిలోని కొత్తపాళ్యం గ్రామంలో వెలిసిన శ్రీదేవి గోదాదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో 30న మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగు తుందని ఆలయం కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు జి.గోవిందరాజు ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఉదయం 6 గంటల నుండి ఉత్తర ద్వారం దివ్య దర్శనముకు ఏర్పాట్లు చేయనున్నారు. ఉదయం 3గంటల నుండి సుప్రభాతసేవ. పంచామృత అభిషేకం,ఆరాధన అలంకరణ నైవేద్యం మహా మంగళహారతి తీర్థ ప్రసాదాల వినియోగం అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు జి.గోవిందరాజు కోరారు.

## 150 మందికి ఉచిత వైద్య పరీక్షలు

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం:** దుర్గం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో, కిమ్స్ సవేరా ఆసుపత్రి వారి సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత గుండె కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. 150 మంది రోగులకు జీఆర్‌బీసీ, బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో వంటి వివిధ రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి, అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. దుర్గం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ లయన్ కంబాల తిమ్మారెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే ట్రస్ట్ లక్ష్యమని తెలిపారు. ఓం శాంతి సెంటర్ ఇంచార్జ్ బీకే కమలాక్షి, కిమ్స్ సవేరా ఆసుపత్రి ప్రతినిధి డా.నితీష్, చాందిని, కిమ్స్ సవేరా ఆసుపత్రి మార్కెటింగ్ ఇంచార్జ్ కురుబ రాము, మేదా ప్రభాకర్, ఓం శాంతి సెంటర్ నిర్వాహకులు, కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్యులు, టెక్నీషియన్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెచ్చులు పడుతున్నాయ్

**విశాలాంధ్ర-బొమ్మనహాల్:** మండల కేంద్రంలోని విద్యుత్ శాఖకార్యా లయం శిథిలావస్థకు చేరుకుంది. పైకప్పు పెచ్చులూడి పడుతుండటంతో సిబ్బంది బిక్కు బిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ శాఖ కార్యాలయాన్ని మరమ్మత్తులు చేసేందుకు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ శాఖ కార్యాలయంలో అధికారులు విధులు నిర్వహించే ందుకు పైకప్పు నుంచి చిప్పులూ ఎప్పుడు ఊడి పడితాయని అధికారులు భయంతో విధులు నిర్వ హిస్తున్నారు. ఇప్పటికైనా సమయంతో అధికారులు వెంటనే స్పందించి విద్యుత్‌శాఖ కార్యాలయాన్ని మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## క్రీడలలో కూడా రాణించాలి

**విశాలాంధ్ర-ఉరవకొండ:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని ఉరవకొండ సీఐ మహానంది తెలిపారు. ఆదివారం ఉరవకొండలో జూడో లీగ్‌లో భాగంగా ఉరవకొండ జోనల్ లెవెల్ జూడో ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. జూడో కోచ్ సాకే పురుషోత్తం ఉరవకొండ జూడో క్లబ్ ఇంచార్జ్ పీడీ హలిమ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌కి సపోర్టుగా ఆర్డిటి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అదేవిధంగా సెంట్రల్ హై స్కూల్ హెచ్ఎం పీడీలు సపోర్ట్ చేయడం హర్షనీయమన్నారు. ఈ టోర్నమెంట్లో మొదటి స్థానం వచ్చిన పదిమంది బాలికలు, బాలురు అనంతపురం ఆర్డిటి జూడో స్టేడియం జరిగే సెంట్రల్ జోన్ టోర్నమెంట్లో పాల్గొనడానికి ఎంపికైనట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు రాఘవేంద్ర మంజునాథ్, నాగేంద్ర, కృష్ణ,జనార్ధన్, శివకుమార్, అనిత, పాల్గొన్నారు.

## డిసెంబర్ 31న పెన్షన్ల పంపిణీ

**విశాలాంధ్ర-కణేకల్లు:** జనవరి 1న న్యూ ఇయర్ సందర్భంగా హాలిడే ఉండటంతో పెన్షన్లను డిసెంబర్ 31వ తేదీనే పంపిణీ చేయనున్నట్లు తెలుగుదేశం నాయకులైన ఆనందరాజులు, లాలెప్ప, వన్నా రెడ్డి తెలిపారు. ఈ మేరకు అన్ని గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది డిసెంబర్ 31న లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఏవైనా కారణాల వల్ల మిగిలిపోయిన పెన్షన్లను జనవరి 2వ తేదీన పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని వారు కోరారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల

**విశాలాంధ్ర-హిందూపురం :** హిందూపురం పట్టణంలోని డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో తన స్వగృహం నందు అఖిల గాండ్ల సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, సంఘ నాయకులు పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, ఆ భగవంతుని అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని కోరారు. నూతన సంవత్సర క్యాలెండర్ లను సంఘ నాయకులు పంపిణీ చేశారు.నరసింహులు,రంగయ్య,గంగప్ప, ఉత్తన్న, చలపతిలు పాల్గొన్నారు.

## టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శికీ సన్మానం

**విశాలాంధ్ర- పరిగి:** టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెర హనుమయ్యని కలిసిన శ్రీకంఠాపురం వడ్డెర సంఘం నాయకులు ఇటీవల టీడీపీ అధిష్టానం పరిగి మండలానికి చెందిన వడ్డే హనుమయ్యని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో,హర్షం వ్యక్తం చేస్తూఘనంగా సన్మానించిన శ్రీకంఠాపురం వడ్డెర సంఘం నాయకులు మరియు టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

**విశాలాంధ్ర-గుడిబండ:** గుడిబండ మండలంలోని చిగుతుర్పి గ్రామ సమీపంలో పేకాట స్థావరాలు ఏర్పరచుకొని జూదం ఆడుతున్న వ్యక్తుల పై ఎస్సై రాజకుల్లాయప్ప తన సిబ్బందితో దాడి చేయగా 9మంది పోలీసులకు దొరకకుండా పారిపోగా ముగ్గురిని అదుపులో తీసుకొని వారి నుండి 6700 రూపాయలను నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజకుల్లాయప్ప మాట్లాడుతూ దొరికిన ముగ్గురు వ్యక్తుల నుండి మిగిలిన 9వ్యక్తుల సమాచారం సేకరించి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రమణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గురువులను సన్మానం

**విశాలాంధ్ర-హిందూపురం :** హిందూపురం నియోజకవర్గానికి చెందిన డీఎస్సీ-2025 ప్రభుత్వ ఉపాధ్యాయ నియామకాల్లో ఎంపికైన అభ్యర్థులు తమ విజయానికి కారణమైన అధ్యాపకులను ఆదివారం ఘనంగా సన్మానించారు. డీఎస్సీ 2025లో స్కూల్ అసిస్టెంట్ గా వి. దేవరాజు, తరుణ్ ఎంపికై, ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరి తొలి జీతం అందుకున్న అనంతరం తమను ఈ స్థాయికి తీసుకొచ్చిన గురువులకు కృతజ్ఞతగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు తమ విద్యాభ్యాసం, డీఎస్సీ సిద్ధత కాలంలో అహర్నిశలు శ్రమించి మార్గనిర్దేశం చేసిన సలీం, బాబా, క్రాంతి, అల్లాబాకాష్ లను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అభ్యర్థులు, గురువుల మార్గనిర్దేశం, ప్రోత్సాహం లేకుండా ఈ విజయం సాధ్యమయ్యేది కాదని, తమ తొలి జీతంతో గురువులను సన్మానించడం గర్వకారణంగా ఉందని తెలిపారు. గురువులు కూడా విద్యార్థుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మంచి ఉపాధ్యాయులుగా సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం స్థానిక విద్యావర్గాల్లో ప్రశంసలు అందుకోవడంతో పాటు, గురు-శిష్య పరంపర విలువలను మరోసారి గుర్తుచేసుకున్నారు.

## కొండగట్టుపల్లిలో టీడీపీ నాయకుడు మృతి

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** ముదిగుబ్బ మండలం కొండగట్టుపల్లి గ్రామపంచాయతీ పెద్దన్న గారి పల్లికి చెందిన టిడిపి నాయకుడు మల్కే లక్ష్మీ నారాయణ ఆదివారం గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ శ్రీరామ్ ఆదేశాల మేరకు మృతుడి నివాసానికి చేరుకొని నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు, పార్టీ అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు.

## ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నిక

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** జిల్లా స్థాయి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికలు జిల్లా కలెక్టరేట్లో ఏకగ్రీవంగా జరిగాయి. ఆదివారం ఎన్నికల అధికారి ఆర్ యన్ దివాకర్ రావు ప్రకటించారు. ఈ ఎన్నికలో ఎస్ హెచ్ ఎం మైనుద్దీన్ డిప్యూటీ తహసీల్దార్ జిల్లా అధ్యక్షులుగా, డిప్యూటీ తహసీల్దార్ సబ్ కలెక్టర్ ఆఫీస్ వి గిరిధర్ అసోసియేట్ అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగింది.బి వి కల్యాణ చక్రవర్తి, పుట్టపర్తి డిప్యూటీ తహసీల్దాట్ సెక్రటరీ గా, కుర్ర శ్రీకాంత్ను కోశాధికారి గా ఎన్నుకోగా, మిగిలిన సభ్యులను కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

## శీతాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**విశాలాంధ్ర-శింగనమల:** శీతాకాలంలో మనిషిలోతగినంత నీరు ఉండేటట్లు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని శింగనమల సిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ సూచించారు. ఆయన మాట్లాడుతూ సాధారణంగా మనం ఎండకాలంలోనే నీళ్లు ఎక్కువగా తాగాలని అనుకుంటాం, కానీ చలికాలంలో దాహం వేయకపోవడం వల్లే అసలు ముప్పు పొంచి ఉంటుందని, శీతాకాలపు పొడి గాలి కూడా మిమ్మల్ని నిర్జలీకరణం చేస్తుందన్నారు. డీహైడ్రేషన్ కేవలం వెచ్చని వాతావరణ సమస్య కాదు. ఈ ప్రమాదం శీతాకాలంలోనూ ఉంటుంది, బహుశా ఇంకా ఎక్కువగా ఉంటుంది. వేసవిలో మనం చెమటలు పట్టడం మరియు వేడిగా ఉండటం వల్ల ప్రజలు హైడ్రేటెడ్‌గా ఉండటానికి జాగ్రత్తపడతారు. కానీ శీతాకాలంలో కూడా డీహైడ్రేషన్‌కు దారితీసే అనేక విషయాలు జరుగుతాయి. యువకుల కంటే ఈ పరిస్థితికి ఎక్కువగా గురయ్యే వృద్ధులు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. డీహైడ్రేషన్ మలబద్ధకం, మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు, పడిపోవడం, గాయం నయం కాకుండా ఆలస్యం కావడం, ఎక్కువ కాలం ఆసుపత్రిలో ఉండేందుకు దోహదపడుతుంది. డీహైడ్రేషన్ గందరగోళం, తక్కువ రక్తపోటు లేదా అలసట లాగా కనిపించవచ్చు. ఇవి తరచుగా తగినంత ద్రవాలు అందకపోవడం వల్ల వృద్ధాప్యంతో ముడిపడి ఉంటాయి. చలి వాతావరణం మీ హైడ్రేషన్‌ను ఎలా ప్రభావితం చేస్తుందో గుర్తించడం మరియు సమస్యలను ఎదుర్కోవడానికి చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమన్నారు. చలికాలంలో మనకు చెమట పట్టదు కాబట్టి, శరీరం నీటిని కోల్పోతోందని గుర్తించడం కష్టం. ఈ క్రింది లక్షణాలను గమనించాలని సూచించారు. మూత్రం లేత పసుపు రంగులో ఉంటే మీరు హైడ్రేటెడ్‌గా ఉన్నట్లు ముదురు పసుపు రంగులో ఉంటే నీరు తక్కువైందని, పగిలిన పెదవులు,పొడి చర్మం ఇది కేవలం చలి వాతావరణం వల్లే కాదు, లోపల నీరు తక్కువవ్వడం వల్ల కూడా జరుగుతుందని, నీరసం, తలతిరగడం, ఏ కారణం లేకుండా అలసటగా అనిపిస్తే అది నిర్జలీకరణం కావచ్చన్నారు. చల్లని నీరు తాగడం ఇష్టం లేనప్పుడు, ఈ క్రింది వాటిని ప్రయత్నించవచ్చని సూచించారు. గోరువెచ్చని నిమ్మరసం, విటమిన్ సి అందుతుంది మరియు శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. మూలికా టీలు అల్లం టీ, తులసి టీ,లేదా పుదీనా టీ, వల్ల శరీరం వెచ్చగా ఉండటమే కాకుండా ద్రవాలు అందుతాయన్నారు. టమోటా, క్యారెట్ లేదా మిక్స్‌డ్ వెజిటబుల్ సూప్‌లు శీతాకాలంలో అత్యుత్తమ ఆహారమన్నారు.

## పేదలకు ఆరోగ్యాన్ని అందించడమే మా లక్ష్యం

**విశాలాంధ్ర-ధర్మవరం:** పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడమే మా లక్ష్యమని క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి) తెలిపారు. ఆదివారం పట్టణంలోని తొగటవీధిలో గల శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయంలో 118 వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును నిర్వహించారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు బద్దల బాలమ్మ, కీర్తిశేషులు బద్దెల వెంకట రామయ్య, కీర్తిశేషులు బద్దల వరలక్ష్మి, కీర్తిశేషులు బద్దెల వెంకట రత్నయ్యల జ్ఞాపకార్థం వీరి కుమారులు బివి. శ్రీనివాసులు అండ్ బ్రదర్స్ వ్యవహరించారు. డాక్టర్ వివేక్ కుల్లాయప్ప, డాక్టర్ విట్టల్ -దంత వైద్యులు, డాక్టర్ వెంకటేశ్వర్లు -చిన్నపిల్లల వైద్యులు, డాక్టర్ జైదీప్ నేత- గ్యాస్ట్రో అండ్ ల్యాబ్ లాప్రోస్కోపిక్ సర్జన్ హైదరాబాద్, డాక్టర్ సతీష్ కుమార్ -ఎముకల వైద్య నిపుణులు, డాక్టర్ ప్రణయ్ -జస్ట్ వైద్య నిపుణులు, డాక్టర్ వినయ్ 300 మంది రోగులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో బంధనాథం వెంకటరమణ, కాచర్ల నారాయణస్వామి, సిరివెళ్ల రాధాకృష్ణ, మామిళ్ల అశ్వత్త నారాయణ, భాస్కర, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ సేవలు అమోఘం మంత్రి సవిత

**విశాలాంధ్ర-పెనుకొండ:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ విద్యారంగానికి చేసిన సేవలు అమోఘమని బీసీ సంక్షేమ శాఖ మరియు జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. పెనుకొండ లోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు ఆదివారం జరిగిన ఏపీటీఎఫ్ 2026 సంవత్సర డైరీ మరియు క్యాలెండర్‌ను మంత్రి సవిత చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు యొక్క సమస్యలు పరిష్కారానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని ఉపాధ్యాయులుగా మీరు విద్యార్థులకు చక్కని విద్యాబు ద్ధులు నేర్పి ఈ రాష్ట్రం విద్యారంగంలో పురోభివృద్ధి సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఏపీటీఎఫ్ రాష్ట్ర జిల్లా, మండల నాయకులతో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు చర్చించి ఈ విషయాలను విద్యా శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడూరు శ్రీనివాసులు, ఆర్ చంద్ర, సీనియర్ నాయకులు పి.వి. మాధవ బి.కె ముత్యాలప్ప జె. త్రిమూర్తి, జిల్లా సబ్ కమిటీ సభ్యులు ఆదిబయన్న, రవీందర్ రెడ్డి,బలరాముడు పి.శ్రీనివాసులు, రాందాస్ నాయక్,నాగరాజు అంజన మూర్తి మల్లికార్జున,నాగభూషణ గోపాల్, వెంకటరమణ నాయక్,చంద్రమౌళి శివన్న, గణేష్ సుధాకర్ రెడ్డి, సుధాకర్ రవీందర్ రెడ్డి సాయి శివ,రంగేష్ చంద్రశేఖర్,ఈశ్వరయ్య ఏపీటీఎఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

**విశాలాంధ్ర- కళ్యాణదుర్గం:** అనంతపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులుగా నియమితులైన పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్ కలిసి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమిలినేని సురేంద్ర బాబు వారిని సన్మానించి నూతన బాధ్యత లకు అభినందనలు తెలిపారు. అనంతపురం జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన వడ్డే వెంకట్ కూడా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబును స్వగృహం బృందావనంలో మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకుడు ధర్మతేజ పాల్గొన్నారు.

## మన బూత్ - మన బాధ్యత

**విశాలాంధ్ర-తలుపుల:** మండల పరిధిలో ఉన్న పెద్దనారపల్లి గ్రామంలో కదిరి నియోజక వర్గ శాసనసభ్యులు కంది కుంట వెంకట ప్రసాద్ అన్న ఆదేశాల ప్రకారం మన బూత్ - మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా తలుపుల మండలంలో టీడీపీ మండల కమిటీ సభ్యులు ప్రతి రోజు ఒక సచివాలయం పరిధిలోని ఆయా బూత్ కమిటీ గ్రామ కమిటీ సభ్యులతో సమావేశమై వారి బూత్‌ల పరిధిలోని గ్రామాల యందు ఉన్న సమస్యలు కార్యకర్తలతో మమేకం అయి వారి సమస్యలు తెలుసుకొని శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్అన్న దృష్టికి తీసుకెళ్లి ఆసమస్యలు పరిష్కరిం చడమే లక్ష్యం అని అన్నారు. నేడు ఉదయం 10గంటలకు పెద్దన్న వారి పల్లి సచివాలయ పరిధిలోని 24,25,26,27,30 బూత్ కమిటీ ,గ్రామ కమిటీ సభ్యులకు కొటాల గ్రామం నందు సమావేశం నిర్వహించబడును. కావున పైన తెలిపిన బూత్ గ్రామ కమిటీ సభ్యులు తప్పకుండా పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాము. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, మండల నాయకులు, అనుబంధ కమిటీలు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు పాల్గొని విజయవంతం చేయాలవలసిందిగా కోరారు.

## యాదవ మహాసభకు తరలిన యాదవులు

**విశాలాంధ్ర - అగళి :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన సత్యసాయి జిల్లా మొట్టమొదటి అఖిల భారతీయ యాదవ మహాసభకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కేంచుయాదవ్ మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో మండలం నుంచి యాదవులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మండలంలోని మధూడి గొల్లహట్టి, ఇరిగేపల్లి గొల్లహట్టి, హల్లికేరా గొల్లహట్టి, ముక్కడంపల్లి గొల్లహట్టి, జంగమరపల్లి గొల్లహట్టి, దొక్కలపల్లి గొల్లహట్టి, నందరాజనపల్లి గొల్లహట్టి, కేంకేరా గొల్లహట్టి తదితర గ్రామాల నుంచి 200 మంది దాక బస్, కార్లు, ద్విచక్ర వాహనాల్లో అఖిల భారతీయ యాదవ మహాసభకు తరలివెళ్లారు. రాష్ట్ర యాదవ సంఘం నాయకులతోపాటు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి లు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కేంచుయాదవ్ ను పూలమాలతో ఘనంగా సత్కరించారు.